Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 204 | Friday : 20.07.2025 | Price : 3/- | Pages : 4
అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :204 | ఆదివారం 20 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4



### లిక్కర్ కేసులో వైసిపి ఎంపి
# మిథున్‌రెడ్డి అరెస్ట్

- 5గంటల పాటు విచారణ అనంతరం ప్రకటించిన సిట్ అధికారులు
- మాజీ ఎక్సైజ్‌శాఖ మంత్రి నారాయణస్వామికి నోటీసు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి:**

రాష్ట్రంలో సంచలనంగా మారిన లిక్కర్ కేసులో వైసిపి రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. దాదాపుగా ఐదుగంటల పాటు శనివారం విచారించిన అనంతరం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్నట్లు సిట్ అధికారులు ప్రకటించారు. ఆయన్ను ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఎసిబి కోర్టు జడ్జి ముందు హాజరుపరచనున్నారు. ఇదే కేసులో అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణస్వామి సోమవారం ఉదయం సిట్ అధికారుల ముందు విచారణకు హాజరుకావాలంటూ నోటీస్ అందజేశారు. కీలకమైన ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ కోసం ఎంపి హైకోర్టు, - మిగతా3లో

# నేర చరిత్ర ఉన్న నేతలను
# చెత్త మాదిరి ఊడ్చేయాలి

- స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఏపీకి 5 అవార్డులు.. ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలి
- కపిల తీర్థంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తిరుపతి**

నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా..?" అని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. యువతే దేశానికి సంపద, అందులోనూ తెలుగువాళ్లే ప్రపంచవ్యాప్తంగా మేధో సంపన్నులుగా ఉన్నారు. ప్రపంచాన్ని జయించే శక్తి తెలుగు యువతలో ఉంది. స్ఫూర్తిదాయకంగా ఉండాలి. కపిల తీర్థంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా. తూకివాకంలో సమీకృత వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని పరిశీలించాను. రాష్ట్రం అంతా పరిశుభ్రంగా ఉండాలనే స్వచ్ఛాం ధ్ర కార్యక్రమాన్ని మూడో శనివారం నిర్వహిస్తున్నాం. విద్యార్థులు తమ పాఠశాలలను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలి. దేవాలయాన్ని శుభ్రంగా -మిగతా2లో



## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది



## వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ..

- ఎఫ్‌టీఏపై సంతకం చేయనున్న ప్రధాని
- మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది
- దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది

# నేను ఎవరికీ భయపడేది లేదు...

- బండి సంజయ్‌కి స్ట్రాంగ్ కౌంటర్
- హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా
- ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుంది
- స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదు
- రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చా
- దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ - మిగతా3లో



## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

- 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ
- రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాలకు మినహా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

- ఈయూపై భారత్ ఆగ్రహం
- ద్వంద్వ ప్రమాణాలు పాటించడం మంచిది కాదు
- ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదు
- ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదు




# గేమ్ ఛేంజర్‌గా
# రింగ్ రైలు

- నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం
- అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి
- ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది.
- హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్ట్, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు
- ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్ట్ దిశగా కీలక అడుగు

**ఐచిత్తూరు ఎక్స్‌ప్రెస్,హైదరాబాద్**

కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి. ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో కూడా రహదారులు, రైలు మార్గాల విస్తరణ జరుగుతోంది. తాజాగా. హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు పొందింది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు రైలు మార్గాలతో అనుసంధానం కానున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది. హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థను మార్చివేయనున్న ఒక గేమ్?ఛేంజర్. ఈ 536- 564 కిలోమీటర్ల - మిగతా3లో

## అదుపు తప్పి బోల్తా పడిన బొలెరో వాహనం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19:**
చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం, చిట్రెడ్డిపల్లి అతివేగంతో, ఓవర్ లోడ్ వలన బొలెరో బోల్తా, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం చౌడేపల్లి వైపు నుండి పలమనేరు వైపు వెళ్తున్న బొలెరో ఏపి 39 యూ.యల్ 0207 నెంబర్ ఖల బొలెరో వాహనం అతి వేగంగా వచ్చి చిట్రెడ్డిపల్లి నాగలరాళ్ళు డౌన్లో బోల్తా పడింది. స్థానికులు హుటాహుటిన అక్కడికి వెళ్ళి చూడగా డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు లేవు. ఈ వాహనంలో గల టమాటా కాయలు చౌడేపల్లి మండలం, పరికిదొన గ్రామపంచాయతీ, ఏపూరివాని పెంటకు చెందిన మదుసూధన్ రెడ్డికి చెందినవని, అతను టమాట పంటను కర్ణాటక రాష్ట్రం కోలార్‌కు చెందిన వ్యాపారస్తుడికి అమ్మినట్లు తెలిపారు. వాహనం పెద్దపంజాణి మండలం ముత్తుకూరుకు చెందినదని, అతివేగం, ఓవర్ లోడ్ వలన వాహనం అదుపు తప్పిందని డ్రైవర్ తెలిపాడు.

## ఘనంగా ఎల్లమ్మ దేవి ఉత్సవాలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19:**
అన్నమయ్యజిల్లా పీలేరుపట్టణం చిత్తూరురోడ్డులో వెలసిన గ్రామదేవత శ్రీఎల్లమ్మదేవీ పొంగల్లు శనివారం ఉదయం ధర్మకర్త దేవిరెడ్డి వెంకటరమణ రెడ్డి, కుటుంబ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అమ్మ వారికి భక్తిశ్రద్దలతో అభిషేకాలను పూజలను. నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగతనం జరిగిన బంగారం లభ్యం
### ప్రసన్న ఆంజనేయస్వామి మహిమగా విశేష పూజలు




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై19:**
దొంగలించబడ్డ బంగారం లభ్యమై ఇందుకు కారణమైన మహిమగల ప్రసన్న ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు ఆలయ వర్గాల కథనం మేరకు... మదనపల్లి మండలం దిగువ కృష్ణాపురం వలసపల్లి గంగాదేవికి చెందిన 15 గ్రాముల బంగారం తన ఇంట్లో దొంగలించబడ్డది, అదేవిధంగా సోమల మండలం బోనముందుకు చెందిన రామయ్య ఇంట్లో 22 గ్రాముల బంగారు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారు దీంతో ఇరువురు. సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండకు వచ్చి అనుమానితులను ఈనెల 19న తీసుకువచ్చేలా ఒప్పందం కుదుర్చు కున్నారు. అయితే అనుమానితుల్లో కొందరు స్వామి వారి మహిమను తెలుసు కొని బంగారాన్ని ఇరుకుటుంబాలకుచెంది న ఇళ్లలో పడేశారు. దీంతో స్వామి వారి మహిమకు నిదర్శనంగా తెలుపుతూ భక్తులు శనివారం స్థానిక ఆలయానికి వచ్చి స్వామివారి ఎదుట ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి పెద్దలు ఈశ్వరయ్య తదితరుల ఆధ్వర్యంలో వారి వారి బంగారాన్ని తీసుకున్నారు.

## చారాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19:**
మండలంలోని పంచాయతీ కేంద్రం చాలా ఉన్నతపాఠశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చారాల ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటడం పాఠశాల ఆవరణము పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమం ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక జీవశాస్త్ర ఉపాధ్యాయులు నారాయణ రూబీ రాణి వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్ర బాబు మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దకొండమర్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19**
చౌడేపల్లిమండలంలోని పంచాయతీ కేంద్రం పెద్దకొండమర్రి గ్రామసచివాలయంలో పంచాయతీ సెక్రటరీ నిలవతి ఆధ్వ ర్యంలో స్వచ్ఛఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దకొండామర్రి సచివాలయందగ్గర ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటడం సచివాలయం ఆవరణము పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమం ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నిలవతి హెల్త్ డిపా ర్ట్మెంట్ మీనావెటర్నరి డిపార్ట్మెంట్ హరిత గ్రామపంచాయతీ సర్వేయర్ పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది, సచివాలయం దగ్గర ఉన్న కొంత మంది రైతులు పాల్గొన్నారు.

### ఎస్సీ ఎస్టీ నాయకులకు సమాచారం ఇచ్చి
# విజిలెన్స్ మీటింగులు నిర్వహించాలి.

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై19:**
పలమనేర్ రెవిన్యూడివిజన్ పరిధిలో ఉన్న అన్నిమండలాల ఎస్సీ, ఎస్టీ ముఖ్య నాయకులకు సర్కులర్ ద్వారా సమాచారమిచ్చి ఆర్డీవో కార్యాలయంలో జరిగే విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలకు రప్పించి సమావేశం. నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ నాయకులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా శనివారం పలమనేర్ పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయంలో ఎస్సీ నాయకులు కె. ఏకాం బరం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా డి.వి.మునిరత్నం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హక్కులకోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న జీవోలను అమలు పర చవలసిన అధికారులుగుట్టు చప్పుడు కాకుండా ఒకరినో ఇద్ద రినో పిలుచుకుని సమా వేశాలు జరపడం ఎంతవరకు సమం జస మని నిలదీశారు. జూలై 18వ తేదీ పలమ నేరు ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన విజిలెన్స్ సమావేశానికి రెవిన్యూ డివి జన్ పరిధిలో ఉన్న ముఖ్యమైనదళిత నాయ కులకు సమా చారం ఇవ్వకుండా సమావేశం జరపడం, చూస్తుంటే దళితుల మనోభావాలు



దెబ్బతీసి ప్రశ్నించే దళిత నాయకులు గొంతు నొక్కే విధంగా ఉందన్నారు. నిత్యం ఎస్సీ ఎస్టీ సమస్యలపై పోరాడుతూ సమస్యలు పరిష్కారం కొరకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చించాలని ప్రయత్నిస్తున్నవారు అనేక మంది ఉన్నారనే విషయం సబ్‌డివిజనల్ అధికారి తెలుసుకోవాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారస్తులు మేరకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు మండల స్థాయిలో జరగకుండా పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని గుర్తు చేశారు. మండల అధికారులు కూడా ఎస్సీ, ఎస్‌టి జీవోలను సైతం అమలు పరచకుండా బాధ్యత రాహిత్యంగా వ్యవ హరించడంతో ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, చిన్నారులపై విపరీతమైన దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతు న్నాయని వీటన్నిటికీ ప్రభుత్వము ప్రభుత్వ అధికారులే కారణమన్నారు. డివిజన్ కార్యదర్శి మణి మాట్లాడుతూ ఇప్పటికైనా పలమనేరుతో పాటు జిల్లాలో ఉన్న రెవిన్యూ డివిజనల్ అధికారులు ఆయా మండలాల్లో ఉన్న ముఖ్యమైన ఎస్సీ ఎస్టీ నాయ కులను సర్కులర్ ద్వారా సమాచారమిచ్చి సమావేశాల్లో నాయకులు ప్రతిపాదించిన సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం సుబ్రహ్మణ్యం, అన సూయరత్నమ్మ, సర్దార్, సూర శ్రీనివాసులు, సురేష్ నారాయణ, అమానుల్లా, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండ రామస్వామి ఆలయంలో సంప్రోక్షణ మహాకుంభాభిషేకం కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై19:**
చిత్తూరుజిల్లా వెదురు కుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామం శ్రీకోదండ రామస్వామి ఆలయంలో సంప్రోక్షణ, మహా కుంభాభిషేకం తర్వాత మండలాభిషేకం కార్యక్రమంలో శనివారం రోజు వినాయకుడికి ఆలయ పౌరోహితులు డివిఎస్ సుబ్రహ్మణ్య శర్మ, ధర్మకర్త కార్యనిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యుల ఆర్థిక సహాయంతో వెండి కిరీటం బహుకరించారు.

## హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ
### శాఖా కార్యదర్శిసహాయకార్యదర్శి ఎన్నిక



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19:**
అన్నమయ్యజిల్లా పీలేరు బజారు హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ శాఖా కార్యదర్శిగా పి.వి.రమణ ,సహాయ కార్యదర్శి మురళి, కోశాధికారిగా దాము ఎన్నికైనట్లు సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ శాఖా మహాసభ జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలపక్షాన కార్మిక,రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఐ పోరాడు తోందని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలుపెంచి ప్రజలపై మోయ లేని భారాన్నిమోపుతుందని ఆరోపించారు. హమాలీ కార్మికులకు ఈయస్ఐతో కూడిన సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, ఇళ్ళులేని హమాలీలకు ఇతర కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 27వ తేదీన పీలేరు నియో జకవర్గ మహాసభలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు
### జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీ ప్రతినిధులు రావడం చాలా సంతోషం
### సీఎం చంద్రబాబు

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై19బీ**



గంగాధర నెల్లూరునియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీ ప్రతినిధులు రావడం చాలా సంతోషం నీ సేవలో చాలా బాగున్నాయి, అని ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.. శనివారం తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రేణిగుంట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం ఇచ్చిసాలవతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూరు తర్చూరు జాతీయ రహదారి పరిధిలో ఎస్ఆర్ పురం మండలం పాతపాలెం, బాలగంగాన పల్లి పరిధిలో పాలి హౌస్, బయోటెక్ రెండు పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీ ప్రతినిధులు స్థలపరిశీలన చేశారు. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను అభినందించి గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నీ సేవలో చాలా బాగున్నాయి అభివృద్ధికి ఏమి కావాలన్నా అందిస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హామీ ఇచ్చారు.

### పి4 మెంటర్ల సమావేశంలో
## ముఖ్యమంత్రిని కలిసిన శ్రీసిటీ చైర్మన్, ఎండీ
### రాష్ట్ర అభివృద్ధి అజెండాకు మద్దతు ప్రకటన




**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19:**
రాష్ట్రఅభివృద్ధి ఎజెండాలో భాగంగా, రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి రూపొందించబడిన పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమంపై చర్చించేందుకు పరిశ్రమ, వ్యాపార రంగాల ప్రముఖులతో శుక్రవారం ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నిర్వహించిన విందు సమావేశంలో శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం, శ్రీనిరాజు, డాక్టర్ సన్నారెడ్డితో పాటు శ్రీసిటీ పరిశ్రమల తరపు ప్రాతినిధ్యం వహి స్తూ తైజో ఇవామి(ఎండి, ఐఎంఓపి), యుచి టోమిటా (ప్లాంట్ హెడ్, ఐసాన్ ఆటో పార్ట్స్) ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిశారు. ఆయనతో పలు అంశాలపై చర్చలతో పాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమానికి తమ సంపూర్ణ సహా య సహకారాలు అందిస్తామనివారు ప్రక టించారు.సమావేశానికి ముందు, పలువు రు ప్రభుత్వ ఉన్నతాధికారులతో డాక్టర్ సన్నారెడ్డి వేర్వేరుగా సమావేశాలు నిర్వ హించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో సమావేశమై, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేక తలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరించారు. శ్రీసిటీని సందర్శించి, అభి వృద్ధిని నేరుగా వీక్షించాలని వారిని ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన అధికారులు, శ్రీసిటీ పారిశ్రామిక కార్యకలా పాలు తెలుసుకునేందుకు ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. రాష్ట్ర రాజధానిలో తమ పర్యటనపై డాక్టర్ సన్నారెడ్డి స్పందిస్తూ, ముఖ్యమంత్రి రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చలు తమకు ఎంతో విలువైనదంటూ వ్యాఖ్యానించారు. పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి సృష్టిదిశగా తమ ముమ్మర ప్రయత్నాలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

## స్వచ్ఛఆంధ్ర స్వర్ణఆంధ్ర దిశగా కడ అవగాహన కార్యక్రమం




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 19:**
కుప్పం నియోజకవర్గంలోని కంగుంది పంచాయతీ పరిధిలో స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొని పల్లె స్వచ్ఛతపై సందేశాన్ని ప్రజలకు వినిపించారు. విద్యార్థులు ఊరంతా ర్యాలీ నిర్వహించి, పారిశుద్ధ్యంపై నినాదాలు చేసి ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, అధికారులు హాజరై విద్యార్థులను అభినందించారు. స్వచ్ఛమైన సమాజ నిర్మాణం, కోసం ఈ తరహా కార్యక్రమాలు గ్రామస్థాయిలో నిర్వహించడం అభినందనీయం అని వారు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19:**
పర్యావరణ పరిరక్షణ అనేది సామాజిక బాధ్యత అని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విచిదంబరం తెలియజేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్లను కాపాడితే అది మనలను కాపాడుతుందని కాబట్టి ప్రజలు విరివిగా చెట్లు నాటి పెంచాలని సూచించారు. అదేవిధంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించడానికి విద్యార్థులు ప్రజలలో అవగాహన పెంపొందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ మాధవి, డాక్టర్ చంద్రబాబు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టపగలు ద్విచక్ర వాహనం చోరీ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 19:**
కుప్పంలోని పిఈఎస్ ఆసుపత్రి వద్ద పార్క్ చేసిన బైక్ను పట్టపగలు చోరీ చేశారు. ఏపీ03 సిఎఫ్ 6226 నంబర్ గల వాహనాన్ని శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి అపహరించాడు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. బాధితులు గుడుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు అని తెలిపారు. అయితే కుప్పం ప్రాంతంలో ఇటీవల వరుస దొంగతనాలకు తోడు ద్విచక్ర వాహనాల చోరీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



## నేర చరిత్ర ఉన్న నేతలను

# చెత్త మాదిరి ఊడ్చేయాలి






-మొదటిపేజీ తరువాయి

ఉంచుకున్నట్టే ఇల్లూ, పరిసరాలు స్వచ్ఛంగా ఉంచాలి. చెట్లు నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తయారు చేసుకోవాలి. ఎక్కడ చెత్త కనిపించినా దాన్ని తీసుకువెళ్లి చెత్తబుట్టలో వేయగలిగితే పరిసరాలు శుభ్రంగా ఉంటాయి. జపాన్‌లో ఎక్కడా రోడ్లపై చెత్తవేయరు. మనం కూడా వారిని ఈ విషయంలో అనుసరించాలి. స్వచ్ఛసర్వేక్షన్ లో 5 అవార్డులు సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. తిరుపతి, గుంటూరు, రాజమండ్రి, విశాఖకు, విజయవాడ నగరాలకు అవార్డులు వచ్చాయి. స్వచ్ఛమైన పరిసరాల కోసం పాటు పడే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సమాజ సేవకులు. ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలి. వాతావరణం కలుషితమై మనకు క్యాన్సర్లు రావటానికి కారణం ఈ ప్లాస్టిక్ మాత్రమే. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ త్వరగా భూమిలో కలవకుండా కలుషితం అవుతుంది. మొక్కలు, ఆహారం అంతా విషంగా తయారవుతోంది. ప్లాస్టిక్ ను కాలిస్తే విషవాయువులు వెలువడి శ్వాస సంబంధమైన వ్యాధులు వస్తున్నాయి. ప్లాస్టిక్ వద్దు అనే నినాదాన్ని రాష్ట్రమంతా చేయాలి. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్, కప్పులు, ప్లేట్లు అన్నిటినీ నిషేధిద్దాం. ఆగస్టు 15కు రాష్ట్ర సచివాలయంలో అసలు ప్లాస్టిక్ లేకుండా చేస్తాం. అక్టోబరు 2 తేదీనాటికి 17 కార్పోరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిస్తాం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా దీన్ని దశలవారీగా విస్తరించి ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేద్దాం. ప్రభుత్వంతో పాటు ప్రజలు ఈ మహాయజ్ఞంలో భాగంకావాలి. తిరుపతి లాంటి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలి. స్వర్ణాంధ్ర సాధ్యం కావాలంటే స్వచ్ఛాంధ్రను సాధించాలి. సర్క్యులర్ ఎకానమీ దిశగా మనం ప్రయత్నాలు ప్రారంభించాలి. ఇంటి నుంచే ఈ ప్రక్రియను చేపట్టేలా ప్రజలు ముందుకు రావాలి. తడిచెత్త నుంచి కంపోస్టు తయారు చేసుకుని ఇంటిలోనూ వాడుకునేందుకు అవకాశం ఉంది. తూకివాకంలో 300 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ కోసం ఓ పారిశ్రామిక పార్కు తయారు చేశాం. వినియోగించిన నీటిని సాగునీటి కోసం పంపిణీ చేస్తున్నాం. సింగపూర్ లాంటి దేశాల్లో నీటి పునర్వినియోగం జరుగుతోంది. వివిధ తడి వ్యర్థాల ద్వారా బయో గ్యాస్, కంపోస్టు, పొడిచెత్తతో ప్లాస్టిక్ గ్రాన్యుల్స్ తయారు చేసేందుకు అవకాశం ఉంది. తిరుపతి భారత దేశానికే ఆదర్శం కావాలి. పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో రీసైకిల్డ్ ప్లాస్టిక్ తో తయారు చేస్తున్నారు. బాధ్యత కలిగిన పౌరులుగా రహదారులపై చెత్తవేయొద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. రోడ్లూ మన సొంతమేనని అంతా భావించాలి. అప్పుడే అవిశుభ్రంగా ఉంటాయి. 123 మున్సిపాలిటీల నుంచి 9 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. తడి చెత్త 5500 టన్నులు, పొడి చెత్త 3500 మెట్రిక్ టన్నులు వస్తోంది. గత ప్రభుత్వం 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి వెళ్లింది. అక్టోబరు 2 తేదీనాటికి గత ప్రభుత్వం వదిలేసిన చెత్తను కూడా తొలగిస్తాం. ఇటీవల వచ్చిన 20 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను కూడా డిసెంబరు నాటికి తొలగించి రోడ్లపై చెత్త లేకుండా చూస్తాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# లిక్కర్ కేసులో వైసిపి ఎంపి

# మిథున్‌రెడ్డి అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆ రెండు కోర్టులు ముందస్తు బెయిల్‌ను తిరస్కరించిన నేపథ్యంలో ఆయన శనివారం మధ్యాహ్నం విజయవాడలోని సిట్ అధికారులు ముందు హాజరయ్యారు. లిక్కర్ కేసులో మొత్తం 41మందిని నిందితులుగా చూపగా ఇందులో 40మంది పేర్లను పేర్కొన్న అధికారులు 41వ పేరును ఖాళీగా ఉంచినట్లు తెలిసింది. బహుశా అంతిమ లబ్ధిదారుని పేరు కోసమేమన్న ఖాళీగా ఉంచి ఉంటారేమోననే చర్చ నడుస్తోంది. లిక్కర్ కేసులో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ఎ4గా చూపించారు. . ఈ కేసులో ఎంపి మిథున్‌రెడ్డి అత్యంత కీలకమైన వ్యక్తిగా దర్యాప్తు బృందాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ముఖ్యంగా మద్యంపాలసీ తయారీ, మిథున్‌రెడ్డి కంపెనీలకు నిధుల మళ్లింపు, మద్యం డిస్టలరీస్ నుంచి ఎలా నగదును రాబట్టారు? మద్య వర్తుల పాత్ర, మొత్తం మీద అంతిమ లబ్ధిదారుడు ఎవరు? అనే అంశాలపై దర్యాప్తు అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. లిక్కర్ అంశాల గురించి ఎక్కడెక్కడ సిట్టింగ్‌లు జరిగాయి? లిక్కర్ కుంభకోణం ఎవరి సూచనలతో చేయాల్సి వచ్చింది? ఈ స్కామ్‌లో అంతిమ లబ్ధిదారునికి ఎంత మొత్తంలో చేరిందనే విషయాలపై పలు దఫాలుగా ప్రశ్నించినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి సుమారు 50 ప్రశ్నలు వరకు అటూ ఇటూ తిప్పి సిట్ అధికారులు అడిగి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. కొన్ని ప్రశ్నలకు అరకొరగా సమాధానంచెప్పినట్లు, మరి కొన్ని ప్రశ్నలకు తనకు తెలియదని సమాధానం చెప్పినట్లు తెలిసింది. అంతే కాకుండా ఈ విషయంతో తనకు సంబంధం లేక పోయినా రాజకీయ కక్షతో ఉద్దేశ్యపూర్వకంగా తనను కేసులో ఇరికించినట్లు మిథున్‌రెడ్డి దర్యాప్తు అధికారులతో అన్నట్లు సమాచారం.



**ప్రిలిమనరీ చార్జిషీట్ దాఖలు :**
వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ కుంభకోణం కేసుపై సిట్ దర్యాప్తు అధికారులు 300 పేజీలతో చార్జిషీట్‌ను శనివారం సాయంత్రం ఎసిబి కోర్టు జడ్జి ఇంటికి తీసుకెళ్ళి సమర్పించినట్లు సమాచారం. చార్జిషీట్‌తో పాటు వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా జత చేసినట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటి వరకు రూ.62కోట్లు సీజ్ చేసినట్లు అధికారులుపేర్కొన్నారు. 268 మంది సా క్షులను విచారించినట్లు చార్జిషీట్‌లో తెలిపారు. మద్యం ముడుపుల కేసులో షెల్ కంపెనీల ద్వారా రావడం, బ్లాక్‌ను వైట్‌గా మార్చడం, ఇప్పటి వరకు దర్యాప్తులో సేకరించిన సమాచారంతో పాటు స్వాధీనం చేసుకున్న పలు పత్రాలను కూడా జడ్జి ముందు ప్రవేశపెట్టినట్లు తెలిసింది. మరో 20 రోజుల్లో పూర్తి స్ధాయి చార్జిషీట్ దాఖలు చేస్తామని సిట్ అధికారులు పేర్కొంటున్నారు.

**కేసులకు భయపడేదిలేదు : మిథున్‌రెడ్డి**
అంతకు ముందు గన్నవరం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడిన మిథున్ రెడ్డి టిడిపి కూటమి ప్రభుత్వం పథకం ప్రకారం తనను ఉద్ధేశ్యపూర్వకంగా అక్రమ కేసులు పెడుతోందని అన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, కేసులను న్యాయస్ధానాల్లో ఎదుర్కొంటామన్నారు. ఈ కేసులన్నీ కోర్టులో నిలబడవన్నారు. సిట్ విచారణకు వెళ్లేముందు శనివారం గన్నవరం విమనాశ్రయం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు.

# గేమ్ ఛేంజర్‌గా రింగ్ రైలు

-మొదటిపేజీ తరువాయి

పొడవైన రైలు మార్గం, సికింద్రాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, మెదక్, ముంబై, వికారాబాద్ వంటి ఆరు కీలక రైలు మార్గాలతో అనుసంధానం కానుంది. దేశంలోనే మొట్టమొదటి రింగ్ రైలు ప్రాజెక్టుగా, ఇది హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు, చుట్టుపక్కల జిల్లాలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది.ఈ ప్రాజెక్టు 8?10 జిల్లాలను (మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి?భువనగిరి, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి) కలుపుతూ, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణంతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఇది స్థానిక వ్యవసాయ, వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలను బలపరుస్తుంది, రైస్, మొక్కజొన్న, పత్తి, పసుపు వంటి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఊతమిచ్చే అవకాశం ఉంది. ఈ రైలు మార్గం ప్రధానంగా గూడ్స్ రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్ల గుండా వెళ్లకుండా ఇతర రూట్లలోకి మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఈ స్టేషన్లపై ఒత్తిడి తగ్గి, సరుకు రవాణా సమర్థత పెరుగుతుంది. సిమెంట్, క్లింకర్ వంటి పరిశ్రమలకు ఈ మార్గం ఒక వరంగా మారనుంది.దక్షిణ మధ్య రైల్వే మూడు ఎలైన్మెంట్ ఆప్షన్లను ప్రతిపాదించింది, వీటిలో ఆప్షన్?2 జనగామ, కామారెడ్డి జిల్లాలను కూడా కలుపుతుంది. ఈ ఆప్షన్లు వివిధ జిల్లాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి, తుది ఎలైన్మెంట్ ఖరారు కోసం విశ్లేషణ జరుగుతోంది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని రద్దీని తగ్గించడంతో పాటు, రీజనల్ రింగ్ రోడ్‌తో సమన్వయంతో కొత్త శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది రాష్ట్రంలోని సామాజిక?ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తూ, హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా మరింత బలోపేతం చేస్తుంది.

## తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. నూతన సీజేగా ప్రమాణం చేసిన ఏకే సింగ్ కు అభినందనలు తెలియజేశారు. కాగా ఇటీవల దేశంలో ఐదుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, ఐదు హైకోర్టులకు కొత్త సీజేలను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణతో పాటు త్రిపుర, మద్రాస్, రాజస్థాన్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు బదిలీ అవ్వగా.. మధ్యప్రదేశ్, ఝార?ండ్, కర్ణాటక, గువాహటి, పట్నా హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు.

**ఏకే సింగ్ గురించి క్లుప్తంగా...**
న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత అయిన జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సమీప బంధువులైన జస్టిస్ బిశ్వేశ్వర్ ప్రసాద్, జస్టిస్ శివకీర్తి సింగ్ సుప్రీంకోర్టు జడ్జీలుగా పనిచేశారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పట్నా హైకోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా పలు కీలక కేసులు వాదించారు. 2012లో జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయయమూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2022లో జార?ండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించి, 2023లో త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై రానున్నారు.

## ‘ఇది ఎన్నో ఏళ్ల కల.. దాన్ని ప్రధాని మోదీ సాకారం చేశారు’

-మొదటిపేజీ తరువాయి

నిలుస్తుంది. భారత్ లోనే అతిపెద్ద మెగా మ్యాన్ ఫ్యాక్టరీగా కాజిపేట్‌ను రూపొందిస్తున్నాం.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలతో మరింత అభివృద్ధి చేస్తాం’ అని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**‘40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కల సాకారమైంది’**
40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కల సాకారమైందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. ‘ వ్యాగన్ తయారీ, కోచ్‌ల తయారీ, ఓవర్ హాలింగ్ మూడు యూనిట్లు మంజూరు చేశాం. మూడువలే మందికి నేరుగా ఉపాధి కలుగుతుంది. ఓరుగల్లు అభివృద్ధి కోసం కేంద్రం ఎన్నో నిధులు ఇచ్చింది. మోదీ గ్యారంటీ అంటే తప్పకుండా నెరవేరతుంది. వేయి స్తంభాల మంటపం, రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశాము.త్వరలో వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వస్తుంది. వరంగల్‌కు మోదీ ఏం ఇచ్చారో.. వరంగల్‌కు వచ్చి చూసి మాట్లాడాలి. తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్స్ అభివృద్ధి చేశాం. మరిన్ని రైల్వే లైన్స్ అభివృద్ధికి పనులు చేస్తున్నాం. వరంగల్ అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ కమిట్మెంట్‌తో ఉంది. స్థానికంగా భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సిఫార్సు చేస్తే ఉద్యోగాలు కల్పిస్తాం’ అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## నేను ఎవరికీ భయపడేది లేదు

-మొదటిపేజీ తరువాయి

బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని గుర్తుచేశారు ఎంపీ ఈటల రాజేందర్. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. దేశ ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా.. వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని నొక్కిచెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. వారు ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అని విమర్శించారు ఎంపీ ఈటల రాజేందర్. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుపాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటుందని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



**హైదరాబాద్:** నగరంలో ఇవాళ కూడా పలు ప్రాంతాల్లో వర్షం మొదలైంది. ఉప్పల్, తార్నాక, సీతాఫల్‌మండి, చిలకలగూడ, సికింద్రాబాద్, మారేడుపల్లి, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, ఎల్‌బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కుండపోత వర్షం కురుస్తోంది. తెలంగాణలో 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.
ఆదిలాబాద్, హైదరాబాద్, జనగాం, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నల్గొండ, రంగారెడ్డి, యాద్రాది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాలకు మినహా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ అయ్యింది. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ బీరంగూడ, ఆర్‌సీ పురం, మియాపూర్, సెరిలింగంపల్లి, చంద్రాయణగుట్ట, హయత్‌నగర్, బాలాపూర్, శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో చెదురుమదురుగా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, శుక్రవారం ఏకధాటిగా నాలుగు గంటల పాటు కురిసిన వానతో నగరంలో పలు ప్రాంతాలు నీట మునిగిన సంగతి తెలిసిందే. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే జలదిగ్బంధంలో ఉన్న ప్యాట్నీ సింధీ కాలనీలో బోట్ల సాయంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. కంటోన్మెంట్ సిబ్బంది మోటార్ల సహాయంతో నీళ్లను తొలగిస్తున్నారు. నాలా రిటైనింగ్ వాల్ కట్టకపోవడంతోనే ఇళ్లలోకి వర్షపు నీరు చేరినట్లు స్థానికులు చెబుతున్నారు.

## పిల్లారి కుప్పంలో రైతు జగన్నాథంపై నలుగురు దాడి

### తీవ్ర గాయాలతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 19:**



పొలం వద్ద ఉన్న రైతుపై అదే గ్రామానికి చెందిన నలుగురు కలిసి రైతు జగన్నాథం పై దాడి చేసిన సంఘటన ఎస్ఆర్ పురం మండలం పిల్లారి కుప్పంలో చోటు చేసుకున్నది. పిల్లారి కుప్పం గ్రామానికి చెందిన రైతు, జగన్నాథం వ్యవసాయ పొలం వద్ద ఉండగా అకారణంగా అదే గ్రామానికి చెందిన నలుగురు కలిసి జగన్నాథ్ పై రాళ్లతో కట్టెలతో దాడి చేసి తలకు చేయికి శరీరంపై తీవ్ర గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన జగన్నాథం ఆ నలుగురు నుంచి తప్పించుకొని స్పృహ తప్పి కేకలు వేయడంతో ఆ నలుగురు పరారయ్యా రు. తీవ్రంగా గాయపడిన జగన్నాథం 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఆ నలుగురు నుంచి నాకు ప్రాణహాని ఉంది నాకు రక్షణ కల్పించాలి అంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో జగన్నాథం వేడుకుంటున్నారు.

### డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం






**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 19:**
స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా డాక్టర్ వైయస్సార్ కళాశాలలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగ నివారణ, సున్నా ఆహార వ్యర్థాలు కార్యక్రమాలను నిర్వహించడమైనది. ఈ కళాశాల ఆవరణలో, చుట్టుపక్కల పరిసరాలలో వ్యర్థ ప్లాస్టిక్ సేకరణ మరియు నిర్మూలన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సి. మంగళ గౌరీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఇందులో భాగంగా పర్యావరణా అనుకూలమైన వస్తువులను మరియు పునర్వినియోగించ దగ్గ వస్తుల అవగాహనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి అన్నపూర్ణ శారద వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులుని రుఉపయోగమైన గోనె సంచెలతో అందమైన చేతి సంచెలను తయారు చేయు విధానం ప్రదర్శించడమైనది. అటు తర్వాత కార్యక్రమంలో భాగంగా శూన్య ఆహార వ్యర్థాలను గురించిన అవగాహనను రసాయన విభాగంలో అధ్యాపకులు డాక్టర్ వి.ప్రభాకర్ రావ్ క్షుణ్ణంగా వివరించారు. ప్రతి విద్యార్థి స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో పాల్గొనాలని అందులోని విషయాలను వారి వారి గ్రామాలలో తోటి వారికి అవగాహన కల్పించాలని ఈ దిశగా రాష్ట్ర అభివృద్ధికి విద్యార్థులందరూ తోడ్పడాలని కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో ఇతర విభాగాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న

# కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయ

**గుంటూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 19:**
కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా - రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమెపని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు. గుంటూరుకు చెందిన మాజీశా ససనభ్యులు, ప్రభుత్వ మాజీ విప్ లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు చి. శ్రేయ...



పారిశ్రామికవేత్త కొసనం రామారావు - భారతి దంపతుల కుమార్తె కావడం విశేషం.

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించిన

### చిత్తూరు జిల్లా పోలీసులు.



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 19:**
ప్రతినెల మూడవశనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమాన్ని నిర్వహిం చాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చిత్తూరుజిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐ.పి.యస్. ఆదేశాల మేరకు జిల్లా పోలీసుకార్యాలయం,ఏ.ఆర్ కార్యాలయం, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్, జిల్లా వ్యాప్తంగా ఉన్నఅన్ని పోలీస్‌స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్"కార్యక్రమం నిర్వహించారు." స్వచ్ఛత అనేది మనబాధ్యత మాత్ర మేకాదు,అది మన సమాజానికి ఇచ్చే బహుమతి" అంటూ జిల్లా ఎస్పీ ప్రజలందరూ పరిశుభ్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ లోఅధికారులు, సిబ్బందిచే ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ శివానంద కిషోర్ ఏ.ఆర్.డి.ఎస్పీ చిన్ని కృష్ణ, మహబూబ్ బాష, ఆర్.ఐ.సుధాకర్‌తో కలిసి ఆసుపత్రి పరిశరాలను శుభ్రం చేసారు. మంచి పరిసరాలు మంచి ఆలోచనలకు దారితీస్తాయి. ప్రతి ఒక్కరూ పరిశు భ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి" అని పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచించారు.

### సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నాయకులు





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 19:**
కుప్పం మున్సిపల్ 16 వార్డు, 18 వార్డు, 20 వార్డులలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా ఇంటిఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలన పై ప్రజల వద్దకు వెళ్లి వివరంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమల దేవస్థానం కమిటీ బోర్డ్ సభ్యులు వైద్యం శాంతారాం, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, క్లస్టర్ ఇంచార్జ్ కౌన్సిలర్ సోమశేఖర్, యూనిట్ ఇంచార్జ్ ఆర్.ఆర్.రవి, పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్, మాజీ వార్డ్ మెంబర్ నాను,హేమాష్ కె ఎస్ ఎస్ రూపేష్,రాజు, పాల్గొన్నారు.

# భారత్ నుంచి ఏడుగురు.. సచిన్‌కు నో ప్లేస్

టీమిండియా- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ రసవత్తరంగా సాగుతోంది. ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీలో భాగంగా లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య జట్టు గెలిస్తే.. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ తొలిసారి విజయబావుటా ఎగురవేసింది. అయితే, లార్డ్స్‌లో ఆఖరి వరకు పోరాడిన గిల్ సేనకు చేదు అనుభవమే మిగిలింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉండగా.. మాంచెస్టర్‌లోనూ తొలిసారి గెలిచి సిరీస్‌ను సమం చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

**అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్**
ఇక ఈ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు కామెంటేటర్ వ్యవహరిస్తున్న టీమిండియా వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర ఎంపికతో ముందుకు వచ్చాడు. ఇరుజట్ల నుంచి 21వ శతాబ్దానికి గానూ తన అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించాడు.

**దిగ్గజాలకు నో ప్లేస్**
అయితే, ఇందులో దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండుల్కర్‌తో పాటు గౌతం గంభీర్, మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మలకు మాత్రం పుజ్జీ చోటివ్వలేదు. అదే విధంగా.. ఇంగ్లండ్ లెజెండరీ ఆటగాళ్లు సర్ అలిస్టర్ కుక్, జేమ్స్ ఆండర్సన్ లను కూడా పుజారా పట్టించుకోలేదు. ఇక తన కంబైన్డ్ జట్టుకు ఓపెనర్లుగా అలెక్ స్టెవార్ట్, రాహుల్ ద్రవిడ్‌లను ఎంచుకున్న పుజారా.. వన్‌డౌన్‌లో జో రూట్‌ను ఆడిస్తానని తెలిపాడు.

**భారత్ నుంచి ఏడుగురు**
మరోవైపు.. మిడిలార్డర్‌లో కీలకమైన నాలుగో స్థానంలో టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లిని ఎంపిక చేసుకున్న ఈ వెటరన్ బ్యాటర్.. ఐదో స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌ను ఎంపిక చేసుకున్నాడు. అదే విధంగా.. బౌలింగ్ విభాగంలోనూ



టీమిండియా ఆటగాళ్లకే పుజారా పెద్ద పీట వేశాడు. పేస్ దళంలో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీలకు చోటిచ్చిన పుజారా.. స్పిన్ విభాగంలో ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లకు స్థానం కల్పించాడు. ఇంగ్లండ్ నుంచి ఇద్దరు సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు ఆండ్రూ ఫ్లింటాఫ్, బెన్ స్టోక్స్‌లను పుజారా ఎంపిక చేశాడు. మొత్తంగా టీమిండియా- ఇంగ్లండ్ 21వ శతాబ్దపు అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో నలుగురు ఇంగ్లండ్ ఆటగాళ్లకు మాత్రమే పుజారా చోటివ్వడం విశేషం. పన్నెండో ఆటగాడిగా మాథ్యూ హొగార్డ్‌ను పుజ్జీ ఎంచుకున్నాడు.

**ఎదురుచూపులే మిగిలాయి**
కాగా టీమిండియా తరఫున ఇప్పటి వరకు 103 టెస్టులు ఆడిన పుజారా 7195 పరుగులు సాధించాడు. ఇందులో 19 శతకాలు, 3 డబుల్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఐదు వన్డేల్లో కలిపి 51 పరుగులు మాత్రమే చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. ఐపీఎల్‌లో 30 మ్యాచ్‌లలో కలిపి 390 రన్స్ చేశాడు. చివరగా ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2023 ఫైనల్ ఆడిన పుజారా.. టీమిండియాలో పునరాగమనం కోసం ఎదురుచూస్తున్నాడు. అయితే, యువ ఆటగాళ్లతో పోటీలో అతడు పూర్తిగా వెనుకబడ్డాడు.
పుజారా ఎంచుకున్న 21వ శతాబ్దపు భారత్- ఇంగ్లండ్ కంబైన్డ్ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్ అలెస్ స్టెవార్ట్ (వికెట్ కీపర్), రాహుల్ ద్రవిడ్, జో రూట్, విరాట్ కోహ్లి, వీవీఎస్ లక్ష్మణ్, బెన్ స్టోక్స్, ఆండ్రూ ఫ్లింటాఫ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా, మాథ్యూ హొగర్డ్

## ఐపీఎల్ సొమ్ముతో ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్‌కు ఊపిరి..

## 60 వేల కోట్లు సమకూరేనా..?

టీ20 ఫార్మాట్‌ను కొత్త పుంతలు తొక్కించిన ఐపీఎల్‌ను మించిన లీగ్ ప్రపంచంలోనే లేదని చెప్పొచ్చు. మన దేశంలోనే కాదండోయ్.. విదేశాల్లోనూ సిస్టర్ ఫ్రాంచైజీలతో పొట్టి క్రికెట్‌ను శాసిస్తున్నారు ఐపీఎల్ జట్ల యజమానులు. ఈమధ్యే ఆర్థికంగా సతమతం అవుతున్న ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్ కు ఊపిరిలూదేందుకు వీరంతా సిద్ధమయ్యారు. 'ది హండ్రెడ్ లీగ్'లో జట్లలో వాటాను కొనుగోలు చేసి తమ సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఐపీఎల్ జట్లు తమతో చేయి కలిపిన వేళ రూ.60 వేల కోట్ల ఆదాయంపై కన్నేశారు హండ్రెడ్ లీగ్ నిర్వాహకులు. ఇంగ్లండ్‌లోని చిన్న చిన్న కౌంటీ క్లబ్‌లు ఆర్థిక వనరుల కోసం ఈసీబీ మీదనే ఆధారపడుతుంటాయి. ఈ నేపథ్యంలో ది హండ్రెడ్ లీగ్‌లో జట్లలో వాటాదారుగా చేరడంతో ఐపీఎల్ ఫ్రాంచైజీల పరిధి పెరగడం అటుంచితే.. ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్ పురోగతికి ఈ ఒప్పందం ఏ మేరకు ఉపయోగపడుతుంది అనే దానిపై భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.
ఎందుకంటే.. లియోనార్డ్ కర్టిస్ క్రికెట్ ఆర్థిక నివేదిక ప్రకారం ఇంగ్లండ్‌లోని మూడు ప్రధాన




క్లబ్స్‌కు.. చిన్నాచితకా క్లబ్స్ మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. సర్రే, ల్యాంక్‌షైర్, వార్విక్‌షైర్ క్లబ్స్‌కే 44 శాతం ఆదాయం సమకూరుతోంది. నార్తంప్టన్‌షైర్, లీసెస్టర్‌షైర్, డెర్బిషైర్ వంటి చిన్న క్లబ్స్ మాత్రం ఆదాయం లేక అల్లాడుతున్నాయి. ది హండ్రెడ్ లీగ్‌లో 8 జట్లను ఐపీఎల్ ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడంతో తమకు న్యాయం జరుగుతుందని ఇంగ్లండ్ క్లబ్స్ ధీమాతో ఉన్నాయి.

ఏ జట్టు వాటా ఎంతంటే..?
ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీకి ఓవల్ ఇన్విసిబుల్స్ జట్టులో 49 శాతం వాటాను దక్కించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నార్తర్న్ సూపర్ చార్జర్స్‌లో వంద శాతం వాటాను సొంతం చేసుకోగా.. సథర్న్ బ్రేవ్ జట్టులో 49 శాతం వాటాను ఢిల్లీ క్యాపిటల్స్ వశమైంది. మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టులో 70 శాతం షేర్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొనుగులో చేసింది. మిగతా నాలుగు జట్లకు అమెరికా పెట్టుబడిదారులు అండగా నిలిచారు.

# స్పోర్ట్స్

## టైటిల్‌కు అడుగు దూరంలో ఆగిపోయిన అర్జున్..

## ప్రజ్ఞానందకు ఓదార్పు విజయం



ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగేసి పోరాటం ముగిసింది. తొలి రౌండ్ నుంచి సంచలన విజయాలతో సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లిన ఈ యువకెరటం టైటిల్‌కు అడుగు దూరంలో ఆగిపోయాడు. ఈ టోర్నీలో సెమీస్‌కు చేరిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన తెలంగాణ కుర్రాడు అర్మేనియాకు చెందిన లెవాన్ అరోనియన్ చేతిలో అనూహ్యంగా కంగుతిన్నాడు. లాస్ వేగాస్ వేదికగా శనివారం జరిగిన పోరులో గట్టిగానే పోరాడిన అర్జున్ ప్రత్యర్థిని నిలువరించలేకపోయాడు. తొలి గేమ్‌లో అవకాశాలు వచ్చినప్పటికీ సద్వినియోగం చేసుకోలేక 0-2తో ఓటమి పాలయ్యాడు. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి టైటిల్‌పై ఆశలు రేపిన ప్రజ్ఞానంద క్వార్టర్స్‌లోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే. ప్రపంచంలోని గ్రాండ్‌మాస్టర్లు హోరాహోరీగా తలపడుతున్న ఈ టోర్నీలో ప్రజ్ఞానంద మరో విజయం సాధించాడు. సెమీస్ అవకాశం చేజార్చుకున్న అతడు మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో అదరగొట్టాడు. తనమార్క్ ఆటతో విన్సెంట్ కెయ్‌మర్(జర్మనీ)ని మట్టికరిపించాడు ప్రజ్ఞానంద . నల్లపావులతో ఆడిన భారత స్టార్ తొలి రౌండ్‌ను డ్రాగా ముగించాడు. ఆ తర్వాతి రౌండ్‌లో అంతుచిక్కని విధంగా ఆడుతూ 1.5-0.5తో ప్రత్యర్థిని ఓడించాడు. మరోవైపు నార్వే దిగ్గజం కార్ల్‌సన్ కూడా విక్టరీ కొట్టాడు. ఉజ్బెకిస్థాన్ ప్లేయర్ జవోఖిర్ సిందారవోపై అద్భుత విజయంతో మూడో స్థానం రేసులో నిలిచాడు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143